www.jananinadam.com

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

Simultaneously published from Adilabad, Asifabad & Hyderabad.

ఎడిటర్ జాధవ్ రోహిదాస్ | సంపుటి : 1 సంచిక:258 | శని వారం 22-03- 2025 | పేజీలు: 5 వెల: రూ.3.00




**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460



## ట్రంప్ మరో సంచలనం..

### విద్యాశాఖ మూసివేత ఆర్డర్లపై సంతకం

**ఢిల్లీ,:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో విద్యాశాఖ ను మూసివేశారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. అమెరికా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తానని ట్రంప్ గతంలో చెప్పిన విషయం తెలిసిందే.



రాజ్యసభలో మీ నియంతృత్వాన్ని.. ఆపండి అని ప్రతిపక్ష ఎంపీలు

## నినాదాలు

2వ పేజీలో...

న్యూఢిల్లీ : గురువారం డిఎంకె ఎంపీలు డిలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తూ టీషర్టులు ధరించి సభకు హాజరయ్యారు. దీంతో పలుమార్లు స్పీకర్ ఓంబిర్లా సభను వాయిదా వేశారు. శుక్రవారం ప్రారంభమైన పార్లమెంటు సమావేశాల్లో కూడా వాడీవేడీగా చర్చ నడుస్తోంది. రాజ్యసభలో హోంమంత్రిత్వశాఖ పనితీరుపై చర్చ నడుస్తోంది. మరోవైపు లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపీలు ఆయుష్, హెల్త్ అండ్ న్యూట్రిషియన్ వంటి అంశాలపై ప్రశ్నలు లేవనెత్తారు. భారతదేశంలో సింథటిక్ ఔషధాల లభ్యత పెరగడంపై కాంగ్రెస్ ఎంపీ అజరు మాకెన్ ఆందోళన వ్యక్తంచేశారు. దేశంలో డ్రగ్స్‌తోపాటు గ్యాంగ్‌వార్, ఉగ్రవాదం పెరిగిపోతున్నాయి. డ్రోన్ల ద్వారా సరిహద్దు అవతలి నుండి భారతదేశానికి డ్రగ్స్, మందుగుండు సామాగ్రి చేరుకుంటున్నాయి.



2వ పేజీలో...

రెండేళ్లలో 38 విదేశీ పర్యటనలు చేపట్టిన

## ప్రధాని మోదీ..

### రూ.258 కోట్ల ఖర్చు : కేంద్రం వెల్లడి



అబద్ధాలతో పాలన సాగిస్తున్న

## రేవంత్ సర్కార్

- ఉచితంగా ఎల్ఆర్ఎల్ చేస్తామని మాటతప్పిన రేవంత్
- రైతు రుణమాఫీలోనూ మోసాలు
- అందరికీ అందని రైతు భరోసా సాయం
- శాసన సభ చర్చల్లో మాజీమంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,మార్చి21 : రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్పేవన్నీ అబద్ధా లేనని, వారు ఒకటి చెప్తే ఇం కోటి చేస్తారని.. రాష్ట్రంలో గంద రగోళ పరిస్థితి ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శిం చారు. ఎన్నికల ముందు మార్పు పేరుతో వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఆ వాగ్దానాలను ఏమార్చరని అన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని, ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు సమీకరించు కున్నట్లు చెప్పారని, రూ.20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు. శాసన సభలో బడ్జెట్‌పై చర్చను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఏడాది బడ్జెట్ రూ.2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. ఇవి అవాస్తవిక అంచనాలని నేను ఆనాడే చెప్పా ను. వారు కాదు పొమ్మన్నరు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపారు.

## మాతృభాషల్లోనే లేఖలు

### హోంమంత్రి అమిత్ షా



### హోంమంత్రి అమిత్ షా

ఢిల్లీ: డిసెంబర్ తర్వాత వివిధ రాష్ట్రాల ప్రజలతో వారి మాతృభాషల్లో మాత్రమే లేఖలు మార్పిడి చేసుకుంటానని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. కొందరు తమ అవినీతిని దాచడానికి భాషా సమస్యను లేవనెత్తుతున్నారని ఆయన అన్నారు. తాము భాషల కోసం పనిచేశామని అన్నారు. తమిళనాడులో ఎన్డీయే అధికారంలోకి వస్తే, తాము తమిళంలో వైద్య, ఇంజనీరింగ్ విద్యను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అవినీతిని దాచడానికి వారు భాషా సమస్యను ఉపయోగిస్తున్నారని తెలిపారు. హిందీ అన్ని భారతీయ భాషలకు స్నేహితుడని, ఇతర భారతీయ భాషలను బలోపేతం చేస్తుందని అమిత్ షా పేర్కొన్నారు. మణిపూర్‌లో హింసాత్మక ఘటనలపై ప్రతిపక్షాలకు అమిత్ షా సమాధానం చెబుతూ.. దేశ భద్రత గురించి ఆందోళన తమకు వదిలేయాలని, తాము దానిని జాగ్రత్తగా చూసుకుంటామని తెలిపారు.



నేడు చెన్నైలో జాయింట్ యాక్షన్

## కమిటీ భేటీ

### డీలిమిటేషన్‌పై కార్యాచరణపై చర్చ సమావేశానాకి సంబంధించి స్టాలిన్ వీడియో విడుదల

చెన్నై,మార్చి21 : లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని భాజపాకు, పలు రాష్ట్రాల ప్రభుత్వాలకు మధ్య వివాదం కొనసాగుతున్న వేళ తమిళనాడు సిఎం స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో అఖిలపక్ష నేతల భేటీని ఏర్పాటు చేశారు. దీనిపై చర్చించేందుకు పలు రాష్ట్రాల నాయకులతో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముందు స్టాలిన్ ఓ వీడియోను విడుదల చేశారు. అందులో జనాభా ప్రాతిపదికన విభజన జరిగితే రాష్ట్రాల హక్కులకు భంగం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు.



## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

### ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు నాబాదర్డ్ చైర్మన్‌ను కోరిన సిఎం రేవంత్

హైదరాబాద్,మార్చి21: మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ ఛైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.



పక్కా ఓటర్ కార్డుకు అడుగు

## పడాలి

- ఆధార్ మాదిరి ప్రత్యేక ఓటర్ కార్డు రావాలి
- ఎన్నికల సంస్కరణలపై ఇసి దృష్టి పెట్టాలి

**న్యూఢిల్లీ,మార్చి21: ఏటా ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నా.. ఓటు విషయంలో పక్కా ప్రణాళికలు అమలు కావడం లేదు. ఆధార్, పాన్‌కార్డు పక్కాగా ఉంటున్నా...ఓటరు కార్డును నేటికీ పక్కాగా రూపొందించుకోవడం లేదు. తాజాగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆధార్‌తో ఓటును అనుసంధానం చేస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది. నిజానికి ఈ పని ఎప్పడో చేయాలి. ఓటు అన్నది ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎంతో విలువైనది. దీనిపై నిర్లక్ష్యం తగదు. ఓటర్ల నమోదు నుంచి దొంగ ఓట్ల వరకు ..ఎక్కడ లోపం ఉందో ఎన్నికల సంఘం ఆలోచించడం లేదు. ఎన్ని ప్రకటనలు గుప్పిం చినా నేటికీ పక్కాగా ఓటు నమోదు కార్యక్రమాలు జరగడం లేదు. ఓటును ఆధార్‌కు అనుసంధానం చేయాలన్న సంకల్పం నెరవేరడం లేదు. అలాగే పర్మినెంట్ ఓటర్ ఐడి కార్డు నంబర్ ఉంటే తప్ప దొంగ ఓట్లకు స్వస్తి చెప్పలే ము. ఓట్లను తొలగించారన్న ఆందోళనలూ తప్పుతాయి. ఈ రెండు అంశాల ను ప్రజలు, మేధావులు విస్తృతంగా చర్చించాలి. ఇకపోతే తమ ఓటు పదిలం అన్న భరోసా ప్రజల్లో రావడం లేదు. ఎన్నికల సంఘం ఈ మేరకు అనేక కార్యక్రమాలతో ప్రజల్లో ఓటు చైతన్యానికి కృషి చేయాలి. అయితే సంస్థాగ తంగా ఉన్న లోటుపాట్లపై మాత్రం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించడం లేదు. ఓటర్ల నమోదు మొదలుకుని దొంగ ఓట్ల వరకు అనేక అనర్థాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఓటు వేసేందుకు వెళ్లే వరకు ఓటు ఉం టుందో లేదో తెలియడం లేదు. ఆధార్ నమోదు చేసుకున్నట్లుగానే పర్మినెం ట్ నంబర్ ఉండాలి. పాన్ కార్డు నమోదయితే పర్మినెంట్ నంబర్ ఉ ంటుంది.**

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

### ఆ రెండు పార్టీలకు ఓట్లు.. సీట్లే ముఖ్యం : కేటీఆర్



# రెండేళ్లలో 38 విదేశీ పర్యటనలు చేపట్టిన ప్రధాని మోదీ..



ఢిల్లీ,: ప్రధాని మోదీ విదేశీ పర్యటనలకు అయిన ఖర్చు వివరాలను కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. 2022 నుంచి 2024 డిసెంబర్ వరకూ ప్రధాని 38 విదేశీ పర్యటనలకు వెళ్లినట్లు తెలిపిం ది. ఈ పర్యటనలకు గానూ రూ.258 కోట్లు ఖర్చైనట్లు ప్రకటించిం ది. గత మూడేళ్లలో విదేశీ పర్యటనలకు మోదీ వెళ్లినప్పుడు వివిధ ఏర్పాట్ల కోసం అక్కడి దౌత్య కార్యాలయాలు ఎంత ఖర్చు చేశాయో వెల్లడించాలని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఖర్గే ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2022 మే నుంచి 2024 డిసెంబర్ వరకూ ప్రధాని 38 విదేశీ పర్యటనలకు వెళ్లినట్లు తెలిపారు. ఈ పర్యటనలకు గానూ రూ.258 కోట్లు ఖర్చైనట్లు వెల్లడించారు.

**మొదటిపేజీ తరువాయి...**

2022-24 మధ్య ప్రధాని మోదీ అమెరికా, జపాన్, జర్మనీ, కువైట్, డెన్మార్క్, ఫ్రాన్స్, యూఏఈ, నేపాల్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, ఈజిప్ట్, దక్షిణాఫ్రికా, గ్రీస్, పోలాండ్, ఉక్రెయిన్, రష్యా, ఇటలీ, బ్రెజిల్, గయానాలో పర్యటించారు. 2022 మేలో ప్రధాని తన విదేశీ పర్యటనను జర్మనీతో ప్రారంభించారు. 2024 డిసెంబర్‌లో కువైట్‌తో తన పర్యటనలు ముగిశాయి. ఇందులో అత్యధికంగా 2023 జూన్‌లో జరిగిన అమెరికా పర్యటనకు రూ.22కోట్లు ఖర్చు అయినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. గతేడాది సెప్టెంబరులో మోదీ అమెరికా వెళ్లినప్పుడు రూ.15.33 కోట్లు ఖర్చు అయినట్లు పేర్కొంది. ఇక మే 2022లో ప్రధాని నేపాల్ పర్యటనకు రూ.80 లక్షలు, మే 2023లో జపాన్ పర్యటనకు రూ.17.19 కోట్లు ఖర్చైనట్లు వివరించింది. ఇక 2014కి ముందు అప్పటి ప్రధానులు చేసిన విదేశీ పర్యటనలకు సంబంధించిన ఖర్చుల వివరాలను కూడా మంత్రి వెల్లడించారు. 2011లో అప్పటి ప్రధాని అమెరికా పర్యటనకు రూ.10.74 కోట్లు ఖర్చైనట్లు తెలిపారు. అదే ఏడాది ఫ్రాన్స్ సందర్శనకు రూ.8.33 కోట్లు, 2013లో రష్యా సందర్శనకు రూ.9.95 కోట్లు, 2013లో జర్మనీ పర్యటనకు రూ.6 కోట్లు ఖర్చైనట్లు వెల్లడించారు.

# ఎపిలో డ్రగ్స్, మెడికల్ షాపులపై దాడులు

విజయవాడ,మార్చి21 :ఆంధ్రప్రదేశ్ లో మెడికల్ షాపులు, ఏజెన్సీలపై డ్రగ్ ఇన్స్పెక్టర్లు, విజిలెన్స్, పోలీస్ అధికారులు దాడులు నిర్వహించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మెడికల్ ఏజెన్సీలు మందుల షాపులపై విజిలెన్స్, డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఈగల్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. మందుల నాణ్యత, రికార్డులను అధికారులు పరిశీలించారు. విజిలెన్స్ ఎస్పీ ఎం. స్నేహిత, డ్రగ్స్ ఏడి నాగమణి రాజమండ్రి తిరుమల శ్రీనివాస్ మెడికల్ ఏజెన్సీలో ఆకస్మిక తనిఖీలు చేశారు. మెడికల్ గా ఒకే మోతాదులో వినియోగించే సిరఫ్, ఇంజక్షన్లు మత్తు మందులను కొంతమంది యువత అక్రమంగా వినియోగిస్తోంది. ఈ నేపథ్యంలో డీజీపీ ఆదేశాలతో మెడికల్ షాపులలో నాలుగు ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. రాజమండ్రిలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా తిరుమల ఏజన్సీలో విక్రయిస్తున్న ట్రమడాలు మత్తుమందు 255 ఇంజక్షన్లను విజిలెన్స్ ఎస్పీ స్నేహిత పట్టు-కున్నారు. యువత కొంతమంది తప్పుడుగా వైద్యం కోసం వినియోగించే మత్తు కలిగించే మెడిసిన్స్ ను

### డిజిపి ఆదేశాలతో ఈగిల్ బృందాల తనిఖీలు

విరివిగా వాడుతున్నట్టు సమాచారం. అందుకే డిజేపీ ఆదేశాలతో జిల్లాలో 16 చోట్ల దాడులు చేస్తున్నామని తెలిపారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ ఏజెన్సీలో, మెడికల్ షాపులలో ట్రమాడాల్ ఇంజక్షన్లు, మత్తు కలిగించే సెరఫ్ లు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 100 బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ గరుడ నిర్వాహిస్తున్నామని ఈగల్ టీమ్ ఐజీ రవికృష్ణ తెలిపారు. గుణదల మెడికల్ షాప్ లో ఆకస్మిక దాడులు చేశారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేని మందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిస్క్రిప్షన్ మీద అమ్మవలసిన మందులు మాత్రమే మందుల షాపులో విక్రయించాలి. అలా లేనియెడల వారిపై చర్యలు తీసుకుంటామని డ్రగ్స్ డైరెక్టర్ ఎంబీఆర్ ప్రసాద్ వెల్లడించారు.

# మైక్రో ఇరిగేషన్‌కునిధులు ఇవ్వండి

స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.



# నేడు చెన్నైలె జాయింట్ యాక్షన్ కమిటీ భేటీ

**మొదటిపేజీ తరువాయి...**

శుక్రవారం ఎక్స్ వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ- సమావేశానికి హాజరువుతున్న ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , కేరళ, కర్ణాటక, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ నాయకులకు నా హృదయపూర్వక స్వాగతం.మార్చి 5న జరిగిన అఖిలపక్ష సమావేశం ఒక మైలురాయి. 2026 ఏడాదిలో జరిగే పునర్విభజన జనాభా ప్రాతిపదికన జరిగితే పార్లమెంటులో మన ప్రాతినిధ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. ఇది కేవలం ఎంపీల సంఖ్య గురించి మాత్రమే కాదు.. రాష్ట్ర హక్కుల భంగం గురించి. అందుకే దీనిపై భాజపా తప్ప మిగిలిన పార్టీలన్నీ ఏకమయ్యాయి. తమిళనాడులోని 58 పార్టీలు సైతం విభేదాలను పక్కనపెట్టి సముచితమైన పునర్విభజనకు ఒక్కటయ్యాయి. జనాభా ప్రాతిపదికన పునర్విభజన ను తొలుత తమిళనాడు వ్యతిరేకించింది. దీనికి అన్ని రాష్ట్రాలు చేతులు కలపడంతో ప్రస్తుతం ఇది ఒక జాతీయ ఉద్యమంగా మారింది' అని స్టాలిన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా శనివారం జరిగే సమావేశం దేశ భవిష్యత్తును రూపొందించే ఉద్యమానికి నాంది అని ఆయన అభివర్ణించారు. ఈనెల 5న స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరిగింది. అందులో పునర్విభజనను ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నట్లు అఖిలపక్ష సమావేశం తీర్మానించింది. పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచే పక్షంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా ఇరు సభల్లో రాష్ట్రాల మధ్య ప్రస్తుతమున్న నిష్పత్తి మేరకు నియోజకవర్గాల సంఖ్యను పెంచడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిం ది. ఈక్రమంలో పునర్విభజన వల్ల జరిగే నష్టాలు, తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించేందుకు కలిసి రావాలని ఏడు రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖలు రాశారు. ఈనెల 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి ప్రతినిధులను పంపాలని ఆయన అందులో కోరారు. దీనికోసం తెలంగాణ నుంచి సిఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు.

# అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్

**మొదటిపేజీ తరువాయి...**

ముఖ్యమంత్రేమో రూ.60 నుంచి రూ.70 వేల కోట్లు తక్కువగా వస్తాయని స్వయంగా చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది. ఈ కొటేషన్ ఎవరు చెప్పారోగానీ కాంగ్రెస్ కోసమే చెప్పారు. ఎన్నికలకు ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచింది లేదు. ఇదే శాసనసభలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా 5లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. 5లక్షల వరకే వడ్డీ లేని రుణాలు అని మీరే అన్నరు. మళ్లీ మీరే తీసుకున్న మొత్తం రుణానికి వడ్డీ లేని రుణం అని ప్రచారం చేసుకుంటున్నరు. నేను భట్టి గారిని సూటిగా అడుగుతున్నా. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం రుణానికి వీఎల్ఆర్ వర్తిస్తుంది అనే ఉత్తర్వులు ఉంటే చూపండి. లేదా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళా లోకాన్ని మోసం చేసిందనందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైంది. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారు. ఇప్పుడు కౌలు రైతులను రైతులే చూసుకోవాలంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో అసలు కౌలు రైతుల ప్రస్తావనే లేదు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కు పెంచి ఇచ్చినట్లు చెప్పారు. రూ.75 కుట్టు కూలీ ఇచ్చిన మహిళా సంఘం పేరు చెప్పాలని లేకపోతే క్షమాపణ చెప్పాలి. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇండ్లు కాదు కాదా.. 4 ఇండ్లు కూడా కట్టలేదు. ఎస్సీ, ఎస్టీల ఇండ్లకు రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ సారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైంది. దళిత, గిరిజనులను ప్రభుత్వం మో సం చేశారు. ఫసల్ బీమాకు రూపాయి ఇవ్వలేదని, ఫసల్ బీమా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్.. జాబ్‌లెస్ క్యాలండర్ అయింది. ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగానికి మా ప్రభుత్వ హయాంలో అనుమతులు తెచ్చామన్నారు. భూసేకరణకు రూ.1,525 కోట్లు పెట్టామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఏడాదైనా ఒక్క ఎకరా సేకరించలేదు, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు, ఎన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి.. ఎంత ఆయకట్టుకు నీళ్లిచ్చారో చెప్పాలి. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, పంటలకు బోనస్ ఇస్తామని మోసం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు పేరుతో మోసం చేశారు. ఆదాయం పెంచి హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యం వల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడింది. రాష్ట్ర ఆదాయం క్షీణిస్తున్న సమయంలో ఏం చేయాలో భట్టి విక్రమార్క చెప్పాలి. ప్రభుత్వ వైఫల్యాలు సరిచేసుకోవాలి లేదా రేవంత్‌రెడ్డి ఫార్ములా ప్రకారం భూములు అమ్మాలి. ఎనుముల వారి పాలనలో ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో తెలియదు. గచ్చిబౌలిలో 400 ఎకరాల భూముని వేలం చేయడం ద్వారా రూ.30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. టీజీఐఐసీ భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు. హెచ్ఎండీఏ భూములు తాకట్టుపెట్టి రూ.20 వేల కోట్లు అప్పు తెస్తామని చెప్పారు. ఆ రోజు ఫార్మాసిటీకి మేము భూములు సేకరిస్తుంటే ఆ రోజు అక్కడ భట్టి విక్రమార్క, సీతక్క పాదయాత్ర చేసి భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు.

# ట్రంప్ మరో సంచలనం..

**మొదటిపేజీ తరువాయి...**

అందులో భాగంగా ఇప్పటికే ఆ శాఖలో భారీగా ఉద్యోగులను తొలగించారు. ఇప్పుడు విద్యాశాఖనే మూసివేస్తూ ఉత్తర్వులపై సంతకం చేశారు. గురువారం వైట్‌హౌస్‌లో పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. విద్యాశాఖ మూసివేత ఆర్డర్లపై సంతకాలు చేశారు. దీన్ని త్వరలోనే అమలు చేయనున్నట్లు ఈ సందర్భంగా ట్రంప్ ప్రకటించారు. ఈ శాఖ ద్వారా ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని వ్యాఖ్యానించారు. అంతేకాదు విద్యా శాఖ అధికారులను రాష్ట్రాలకు తిరిగి ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, విద్యార్థుల ఫీజుల రాయితీలు, కొన్ని ముఖ్యమైన పథకాలను మాత్రం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ట్రంప్ తీసు కున్న ఈ నిర్ణయంపై డెమోక్రాట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రాజ్యసభలో
# 'మీ నియంతృత్వాన్ని ఆపండి'

**మొదటిపేజీ తరువాయి...**

కానీ వాటిని మనం ఆపలేకపోతున్నాం అని మాకెన్ ఆరోపించారు. జలశక్తి గ్రాంట్లకు సంబంధించి చర్చ సందర్భంగా.. భారత్ ఆదివాసీ ఎంపి రాజ్‌కుమార్ రోట్.. గెహ్లాట్ ప్రభుత్వం ఆమోదించిన గిరిజన ప్రాంతాల్లోని ప్రాజెక్టులను బిజెపి రాజస్తాన్ ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందని ఆయన ప్రశ్నించారు. అలాగే కర్ణాటక ఎంపి డాక్టర్ ప్రభా మల్లికార్జున్ జల్‌శక్తి మిషన్, అటల్ భుజల్ యోజన కోసం కేంద్రం నిధులు వినియోగించడంలేదని ఆయన హైలెట్ చేశారు. ఆశావర్కర్ల జీతాలను పెంచాలని కేంద్రం యోచిస్తుందా అని ఆజాద్ సమాజ్‌పార్టీ ఎంపి చంద్రశేఖర్ ప్రశ్నించారు. ఈ సమస్య ఆరోగ్య మంత్రిత్వ శాఖకు సంబంధించింది కాదు. దానికి విడిగా సమాధానం ఇస్తామని, ఆశాకార్యకర్తల పట్ల కేంద్రం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్ సమాధానమిచ్చారు. రాజ్యసభలో బిజెపి ఎంపి సుధాన్షు త్రివేది.. ప్రతిపక్ష ఎంపీలు గాజా గురించే ప్రస్తావిస్తారు. కానీ బంగ్లాదేశ్ గురించి చర్చకు తీసుకురారు అని వ్యాఖ్యానించారు. దీనిపై ప్రతిపక్ష ఎంపీలు మండిపడ్డారు. 'మీ డిక్టేటర్‌షిప్ ఆపండి' అని ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు చేశారు.

# బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్,మార్చి21: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి స్వప్రయోజనాలే ముఖ్యమని.. ఎన్నడూ రాష్ట్ర ప్రజల ప్రయోజాల గురించి పట్టించుకున్న పాపానపోలేదని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తే ఈపాటికే ఇంకా ఎంతో అభివృద్ధి సాధించేవారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని విమర్శించారు. ఆ పార్టీల ప్రజాప్రతినిధులు కొత్త పరిశ్రమలు కావాలని అడగరని, ఉన్న పరిశ్రమలను ఉంచాలని కోరరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, తూకానికి అమ్మే పనిలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉన్నాయని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరని, ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరని ధ్వజమెత్తారు. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదన్నారు. 'బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు... ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరని నిలదీశారు. ఈ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు.' అని కేటీఆర్ విమర్శించారు.

# పక్కా ఓటర్ కార్డుకు అడుగు పడాలి

**మొదటిపేజీ తరువాయి...**

ఓటుకు పర్మినెంట్ నంబర్ రావాల్సి ఉన్నా ఎందుకనో ప్రభుత్వం లేదా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం లేదు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేయడం ద్వారా ఓటును కూడా పర్మినెంట్ చేయాలి. ఇదే సందర్భంలో ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ కూడా కేటాయిస్తే మరీ మంచిది. అప్పుడు బోగస్ అన్నదానికి చెక్ పెట్టగలం. ఎన్నికల సంస్కరణలను ఆషామాషీగా కాకుండా పక్కాగా అమలు చేస్తేనే మంచిది. ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ ఉంటే ఇలాంటి తొలగింపు అవకాశాలు ఉండవు. ఎలాంటి లోటుపాట్లు లేని ఓటరు నమోదుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఎన్నికల సంఘం గుర్తించడం లేదు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ వ్యవస్థగా ఉన్న ఎన్నికల సంఘం ఈ మధ్య అనేక వివాదాల్లో చిక్కుకుంటోంది. విపరీతమైన అధికారాలు కలిగి ఉన్నా సమర్థత ప్రదర్శించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణప్రదమైనవి. ఓటర్ల జాబితాలు ఎంత స్వచ్ఛంగా, దోషరహితంగా ఉంటే ఎన్నికలు అంత సవ్యంగా జరుగుతాయి. కానీ ఇప్పుడదే వివాదంగా మారింది. ఓటర్ల నమోదు, తొలగింపు ఓ ప్రహసనంగా మారంది. పక్కా కార్యాచరణ జరగడం లేదు. శేషన్ లాగా బూజు దులిపి హంటర్ చేతబట్టిన వారు తరవాతి కాలంలో రాలేదు. ఓటర్ల నమోదు, తొలగింపు, నిర్వహణ అంతా వివాదాల్లో నడుస్తోంది. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్ప క్షపాతంగా నిర్వహించడం ఈ సంస్థ నైతిక బాధ్యత. ఓటర్ల జాబితాలలో అనేక అవక తవకులు బయటపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పైనా, రాష్ట్రప్రభుత్వ సిబ్బంది పైనా ఆధారపడి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. రాష్ట్ర అధికారులు సహజంగానే అధికారపార్టీకి విధేయంగా ఉంటారు. అటువంటప్పుడు అధికారపార్టీ బుద్ధిపూర్వకంగా రకరకాల ఎన్నికల అక్రమాలకు ఒడిగట్టితే వాటిని ఎన్నికల కమిషన్ ఏవిధంగా నివారించగలదనే సందేహం కలుగుతోంది. ఏటా జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ ఓటర్ల సవరణపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన నిర్నయాలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు వచ్చిన ఆరోపణలను గమనించి సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ఓటర్ల తొలగింపు ఇప్పుడు పెద్ద సమస్యగా పరిణమించింది. దీనిని ఏ విధంగా చక్కదిద్దుతారో తెలియడం లేదు. ఓటరు ఐడి కార్డు పట్టుకుని వెళితే జాబితాలో పేర్లు ఉండడం లేదు. దీనికి పక్కా విధానం అమలు కావాల్సి ఉంది. దొంగ ఓట్ల విషయంలో కూడా ఇసి సరైన చర్యలు తీసుకోవడం లేదు. ఓట్ల నమోదులో కొన్ని రాజకీయ పక్షాలు అదే పనిమీద ఉంటాయి. అధికార పార్టీ నేతలు బోగస్ ఓట్లను చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్ర మాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు అన్నచోట్లా వున్నాయి. సర్వేల పేరిట జరుగుతున్న తతంగం కూడా అధికార పార్టీ నేతల పర్యవేక్షణలోనే సాగుతోందని ప్రతిపక్షాలు అంటున్నాయి. రెవెన్యూ అధికారులు ఎటువంటి విచారణ లేకుండానే బోగస్ ఓటర్లను నమోదు చేసుకుంటున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. దొంగ ఓట్లు ఫలానా ప్రాంతంలో ఉన్నాయనీ, దర్యాప్తు జరిపించి నిజం నిగ్గు తేల్చాలనీ ఎన్నికల ప్రధానాధికారి జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశిస్తే చక్కదిద్దు తారన్న భరోసా లేదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇసి సక్రమంగా ముందుకు వెళ్లగలదు. అధికారుల పరిశీలనలో దొంగ ఓట్లు నమోదైనట్టు రుజువైతే తప్ప చర్యలకు ఉపక్రమించడం లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా నామినేషన్ వేయడానికి గడువు ముగిసే క్షణం వరకూ కొత్త ఓట్లను చేర్చుకునే పక్రియ కొనసాగుతోంది. ఇకపోతే రాజకీయ పార్టీల ప్రమేయంతో ఓట్ల తొలగింపు జరుగుతోందన్న వాదన ఉంది. దీనిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. దొంగ ఓట్లను తొలగించాలనే పట్టుదల కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నిజంగా ఉంటే అందుకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. అంకిత భావంతో పనిచేసే సిబ్బందిని తగినంతగా సమకూర్చాలని రాష్ట్రపతిని అభ్యర్థించాలి. నామినేషన్ల గడువు ముగియడానికి ముందు ఉన్న ఓట్లకు పదిహేను లేదా ఇరవై శాతం కొత్త ఓట్లు నమోదు చేస్తున్నారు. నామినేషన్లు ముగిసిన తర్వాత దొంగ ఓట్లను గుర్తించి, తొలగించడానికి తగిన సమయం ఉండటం లేదు. అక్రమాలు జరిగినట్టు తెలుసుకొని ఎన్నికల పక్రియ ముగిసిన తర్వాత అధికారులపైన ఎటువంటి చర్య తీసుకున్నా లాభం ఉండదు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్లకు మంచి పేరు ఉన్నప్పటికీ ఎన్నికలలో ధన ప్రభావం విపరీతంగా పెరిగింది. అక్రమాలకు అంతులేకుండా పోతున్నది. అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం యథావిధిగా జరుగుతోంది. గతానుభవాను దృష్టిలో పెట్టుకుని పక్కాగా ఓటరు నమోదు కార్యక్రమం ఉండాలి. అవసరమైతే సాంకేతి కతను మరింతగా ఉపయోగించు కోవాలి. ఎన్నికలలో అవకతవకలకు పాల్పడిన అధికారులు ఎంతవారైనా వారిపైన చర్యలు తప్పవన్న హెచ్చరికలు కఠినంగా అమలు కావాలి. అప్పుడే భయం ఏర్పడుతుంది. అందుకు ఎన్నికల సంఘం ముందుకు వస్తుందా అన్నది చూడాలి. ఆధార్‌తో ఓటర్ ఐడీ అనుసంధానం ద్వారా దాన్ని పరిష్కరించడానికి అవకాశం ఏర్పడు తుంది. అయితే ఆధార్ కార్డు లాగానే ఓటరు ఐడికి కూడా పర్మినెంట్ నంబర్ ఉంటే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఓటును కోల్పోవడం లేదా..బోగన్‌ను నివారించవచ్చని అంటున్నారు. ఆధార కార్డు మాదరిగా ఓటర్ ఐడికి నంబర్ ఉంటే మంచిదని అంటున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా.. ఓటు పరమపవిత్రంగా ఉండేలా...ఒకరి ఓటు మరొకరు వేయకుండా..ఓటును అకారణంగా తొలగించకుండా కూడా గట్టి

# పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి21:** జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల కొరకు 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 6 వేల 779 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థుల కొరకు ఫర్నిచర్, ఫ్యాన్లు, వెలుతురు, త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీరు అందించాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య-ఆరోగ్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆర్.టి.సి. ద్వారా పరీక్షా సమయం సమయానికి అనుగుణంగా బస్సులు నడిపిస్తున్నామని, పరీక్షలు జరిగే సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయం ప్రారంభానికి గంట ముందే పరీక్షా



కేంద్రాలకు చేరే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని, పరీక్షా కేంద్రంలోనికి చరవాణిలకు అనుమతి లేదని తెలిపారు. ఏప్రిల్ 4వ తేదీ వరకు వార్షిక పరీక్షలు జరగనున్నాయని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా జాగ్రత్త చర్యలు పాటించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి పరీక్షల సహాయ కమిషనర్ ఉదయ్ బాబు, ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

# శిక్షణ పొందిన అభ్యర్థులు జీవితంలో నిలదొక్కుకోవాలి

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి21:** తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో అందించిన శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల పాత కలెక్టరేట్ భవనంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో 40 రోజులపాటు కంప్యూటర్ శిక్షణ పొందిన అభ్యర్థులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరామ్ తో కలిసి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను వినియోగించుకొని జీవితంలో ఎదగాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా కృషి చేయాలని తెలిపారు. 40 రోజులపాటు కంప్యూటర్ శిక్షణ, టైప్



రైటింగ్ మెలకువలు అభ్యర్థులకు అందించడం జరిగిందని, శిక్షణలో పొందిన నైపుణ్యతతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో నిలదొక్కుకోవాలని అన్నారు.వివిధ కంపెనీలలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని, శిక్షణలో పొందిన నైపుణ్యత, పరిజ్ఞానంతో రాణించాలని తెలిపారు. శిక్షణ పొందిన అభ్యర్థులు మరిన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం సమన్వయకర్త సాయికుమార్, శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన


**జననినాదం,తిర్యాణి 21:** తిర్యాణి మండలంలోని ఆశ్రమ పాఠశాలలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు అదనపు ఎస్పి ప్రభాకర్ రావు పర్యవేక్షణలో విద్యార్థిని, విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ షీ టీం ఇన్చార్జి ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలపై హింస, ఈవ్టీజింగ్, సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురైనట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో జాగ్రత్త వహించాలని అన్నారు. భరోసా టీం ఇన్చార్జి ఎస్ఐ తిరుమల, మహిళా ఎస్సై శిరీష మాట్లాడుతూ వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని



తెలియజేశారు.అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు.భరోసా సెంటర్ 8712670561 ,షీ టీం ఆసిఫాబాద్ ఫోన్ నంబర్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ షీ టీం ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు, మహిళా ఎస్సై తిరుమల, శిరీష, తిర్యాణి ఏఎస్ఐ నారాయణ మరియు పాఠశాల సిబ్బంది , షీ టీం సభ్యులు స్వప్న, శ్రీలత పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి21:** ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల వారు రుసుము చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దానకిశోర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ కార్యదర్శిబుద్ధ ప్రకాష్ జ్యోతి, జోనల్ కమీషనర్ అపూర్వ లతో కలిసి జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ స్పల్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో అనుమతి లేని లే-అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. లే-అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులలో అర్హులైన దరఖాస్తుదారులు ఈ నెల 31వ తేదీ నాటికి పూర్తి ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం ఫీజు తగ్గించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయంపై ఫీజు చెల్లించేందుకు దరఖాస్తుదారులకు వివిధ ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా సమాచారం అందించి ఫీజు చెల్లించే విధంగా విస్తఅత ప్రచారం చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో అర్హులైన ప్రతి లబ్దిదారుడు రుసుము చెల్లించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఎఫ్.టి.ఎల్.నిషేధిత భూములకు



సంబంధించి ఎల్-2 లాగిన్లో లో ఆప్షన్ ఇవ్వడం జరిగిందని, నూతన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, రుసుము చెల్లించిన వారికి పట్టాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపల్ కమీషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులు, మండల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణాలు అధికంగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దఅష్టి సారించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో అర్హులైన అభ్యర్థుల నుండి రుసుము చెల్లించే విధంగా జిల్లాలో విస్తఅత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తు సమయంలో దరఖాస్తుదారుల మొబైల్ నంబర్, చిరునామా వివరాలు తీసుకోవడం జరిగిందని, వారికి ఫోన్ కాల్ చేసి రుసుము చెల్లింపు వివరాలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఎఫ్.టి.ఎల్.నిషేధిత భూములకు సంబంధించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా పది పరీక్షలు

### దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు

**జననినాదం, భైంసా 21:**ముధోల్ నియోజకవర్గం లోని వివిధ మండలాల్లో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.భైంసా పట్టణ కేంద్రంలో ఓ పరీక్షకేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మెట్లు ఎక్కి రూమ్ కు చేరుకునే విషయంలో సిబ్బంది వాళ్ళను తమ భుజాలపై ఎక్కించుకుని రూమ్ లో దిగబెట్టారు. మరో దివ్యాంగుడు రాయలేని స్థితిలో ఉండగా వారికి ఆల్టర్నేట్ గా దివ్యాంగుడు డిక్టేషన్ రూపంలో చెప్తే రాసే వారిని సైతం ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం ఉదయం తొమ్మిదిన్నర గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మొదటి పరీక్ష తెలుగు కాగా, విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు పోలీసులు పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సకాలంలో రావాలని ఇప్పటికే అధికారులు సూచించిన విషయం తెలిసిందే.





### భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ ని

# ప్రతి స్టేషన్ ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**జననినాదం,భైంసా 21:** భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ ని ప్రతి స్టేషన్ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు.శుక్రవారం వార్షిక తనిఖీలలో భాగంగా బైంసా రూరల్ స్టేషన్ పరిసరాలను, రికార్డులను చూసి సంతఅప్తిని వ్యక్తం చేశారు. ఏఎస్పీ అవినాష్ కుమార్,స్థానిక సీఐ నైలు, ఎస్సై లను అభినందించారు. అయితే ఎస్పీకి రూరల్ పోలీసులు గౌరవ వందనం చేసి, పుష్పగుచ్ఛం తో స్వాగతంపలికారు.అనంతరం మొక్కలను నాటారు.ప్రతి ఒక్క పోలీసు విధులలో నిబద్ధత



చూపించాలని అన్నారు.

# రాష్ట్రంలో మాదిగలకు ఉన్నత స్థానం కల్పించింది కాంగ్రెస్‌ప్రభుత్వంమే

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్యాల అశోక్

**జననినాదం,తిర్యాణి 21:** రాష్ట్రంలో ఉన్న మాదిగలకు ఉన్నత స్థానం కల్పించింది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్యాల అశోక్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టినందుకు శుక్రవారం రోజున మండలంలోని స్థానిక కొమరం భీమ్ చౌరస్తాలో దండోరా డప్పు సప్పుడుల మధ్య తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటంతో పాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా విరామం లేని పోరాటం చేస్తున్న ఎన్నో ప్రభుత్వాలు మారిన నెరవేరని కలని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో వచ్చాక తమ కల నెరవేరిందని తెలిపారు. మందకృష్ణ మాదిగ విరామం లేని పోరాటం వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని తెలిపారు. మాదిగలు ఐక్యంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కరిగంటి బాబు,



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, మండల నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు పున్నం కుమార్, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు శేర్ల ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మెరుగు వెంకటేశం, ఎమ్మార్పీఎస్ నాయకులు గద్దల బాపు, పడిగెల అమర్, ఆవునూరి రవీందర్, షేర్ల ఆశయ, షేర్ల అంజయ్య, జిల్లా పెల్లి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి21:** జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయని, పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆర్.బి.హెచ్.వి., జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, తహశిల్దార్ రఫతుల్లా లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఆర్.టి.సి. బస్సులు, ప్రశ్నా, జవాబు పత్రాల రవాణా, బందోబస్తు, పారిశుద్ధ్యం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కొరకు 49 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల మొదటి రోజు 9 వేల 183 మంది హాజరు కావలసి ఉండగా 9 వేల 163 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారని, ఒకసారి అనుత్తీర్ణులైన వారు 6 మంది హాజరు కావలసి ఉండగా ఇద్దరు హాజరయ్యారని, 99.74 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణ





చర్యలుమొదటి రోజున జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష 2 గంటల ఆలస్యంగా ప్రారంభమైందని తెలిపారు. రోజు వారిగా, ప్రశ్నాపత్రాల సెట్ల వారిగా పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నాపత్రాలను బందోబస్తు మధ్య ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాలకు తరలించడం జరుగుతుందని, ఆఖరి నిమిషం వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకునే ప్రశ్నాపత్రాల వివరాలు ఎవరికి తెలియదని తెలిపారు. మంచిర్యాల పోలీస్ స్టేషన్ నుండి స్టేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తరలించవలసి ఉంటుందని, ఈ క్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం-03015 కు తరలించే ట్రంక్ బాక్సులో రెండవ రోజు పరీక్ష సంబంధించిన ప్రశ్నాపత్రాలు ఉన్నాయని గమనించి, పరీక్షా కేంద్రానికి రావలసిన ప్రశ్నాపత్రాలు బాక్సును వెతకడంలో 1.30 గంట ల సమయం పట్టిందని, ఉన్నతాధికారుల అనుమతి పొంది, పరీక్ష కేంద్రానికి తరలించి, విద్యార్థులకు ప్రశ్నాపత్రాలను అందించడంలో మొత్తం 2 గంటల ఆలస్యం జరిగిందని, విద్యార్థులు పరీక్ష వ్రాసేందుకు ఉదయం 11.30 గం॥ల నుండి మధ్యాహ్నం 2.30 గం॥ల వరకు నిబంధనల ప్రకారం 3 గంటల సమయం ఇవ్వడం జరిగిందని, 2 గంటల ఆలస్యంగా పరీక్ష ప్రారంభమైనందున విద్యార్థులకు స్నాక్స్ అందించడం జరిగిందని తెలిపారు. ట్రంక్ బాక్స్లో గుర్తించి రెండవ రోజు పరీక్ష ప్రశ్నాపత్రాలను తెరువలేదని, రాష్ట్ర ప్రభుత్వ సీల్తో పోలీస్టేషన్లో అలాగే భద్రపర్చబడి ఉందని తెలిపారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని, ఒక ప్రశ్నాపత్రానికి బదులు మరొక ప్రశ్నాపత్రం ఇచ్చారని, పేపర్ లీక్ అయింది అంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం, అలసత్వం వహించిన పరీక్షా కేంద్రం ముఖ్య పర్యవేక్షకులు మీర్ సప్టర్ అలీఖాన్, శాఖ అధికారి ఎన్.ఆర్. పద్మజ లను సస్పెండ్ చేయడం జరిగిందని, వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి పొరపాట్లు పున్ణ రావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకవైపు తండ్రి మరణం.. మరో పక్క పది పరీక్షలు

### పుట్టెడు దుఃఖంతో పరీక్షకు హాజరైన విద్యార్థిని



**జననినాదం,కన్నెపల్లి 21:** విధి వంచించింది.. అవే ఆమెకు పదవ తరగతి చివరి పరీక్షలు అలాంటి దుర్భర సమయంలో తండ్రిని కోల్పోయి ఓ విద్యార్థి పుట్టేడు దుఃఖంతో దిగమింగుతూ పదో తరగతి పరీక్ష రాసిన సంఘటన కన్నెపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కన్నెపల్లి మండలంలోని ముత్తాపూర్ కి చెందిన మంచర్ల శ్రీలత కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఆమె తండ్రి మంచర్ల మల్లయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. శుక్రవారం నుంచి ఆమెకు పదో తరగతి పరీక్షలు ఉండటంతో ఆమె తన తండ్రిని కోల్పోయిన పుట్టెడు దుఃఖాన్ని మనసులో ఉంచుకొని నిరుపేద కుటుంబంలో జన్మించిన శ్రీలత మనోధైర్యాన్ని పెంపొందించుకొని చదువుపై ఆమెకు ఉన్న మక్కువతో ఓవైపు తండ్రి అంత్యక్రియలు జరుగుతున్న సమయంలోనే ఆమె పదో తరగతి మొదటి రోజు తెలుగు పరీక్షకు హాజరైంది. ఆమె మనోధైర్యం చూసి మండల విద్యాధికారి రాము, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఆమె కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆమెను అభినందించారు.

## ప్రమాదాల నుండి కాపాడడమే ప్రధాన లక్ష్యం

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టీకరణ
- కమిషనరేట్ మొదలు నుండి చివరి వరకు ప్రజల ప్రాణాల భద్రత కల్పిస్తాం
- పూర్తి స్థాయిలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతామని వెల్లడి
- 63, 363 నెంబర్ జాతీయ రహదారుల ప్రమాదాల పై సమీక్షా సమావేశం
- ప్రమాద నివారణ మార్గాలను గుర్తించాలని పోలీస్ అధికారులకు సూచనలు

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 21:** అనివార్యంగా, అనుకోకుండా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల బారి నుండి ప్రజలను కాపాడడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. కమిషనరేట్ పరిధి ప్రారంభం నుండి చివరి వరకు ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలనే దిశగా తాము పని చేస్తామని కూడా ఆయన స్పష్టీకరించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలలోని 63, 363 నెంబర్ జాతీయ..1, 24, 08 నెంబర్ రాష్ట్ర రహదారులతో పాటు ఇతర రోడ్లపై శుక్రవారం ఆయన సమీక్షించారు. 2022 నుండి 2024 వరకు జరిగిన ప్రమాదాలు, చనిపోయిన వారి వివరాలు, ప్రమాదాలకు గల కారణాలు, ప్రమాదాల నివారణకు తీసుకొన్న చర్యల గూర్చి ఆయన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా 'రోడ్డు సేఫ్టీ' గూర్చి సమీక్ష సమావేశంలో సీపీ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ప్రయాణించే వారికి ట్రాఫిక్, రోడ్డు సేఫ్టీ పై ఒక నమ్మకం, భరోసా కలిగించాలని అన్నారు. రేడియం స్టికర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలన్నారు. రహదారుల పై అవసరమైన చోట వాహన వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్స్ లను ఏర్పాటు చేయాలని,





కెమెరాలు, లైట్లు, స్పీడ్ కెమెరాలు, జంక్షన్ ల వద్ద, పాదచారులు రోడ్డు దాటే దగ్గర జిబ్రా క్రాసింగ్, లైటింగ్, రోడ్డు రిఫ్లెక్టింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని సీపీ సూచించారు. పోలీస్ స్టేషన్ల వారిగా గ్రామాలను సందర్శించి, ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేయాలని కోరారు. రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్ ఉండాలని, సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. నేర నియంత్రణలో ప్రధాన పాత్ర సీసీ కెమెరాలు పోషిస్తాయని ఆయన అన్నారు. ప్రజలు రద్దీ ఉండే ప్రాంతాల్లో విసిబుల్ పోలీసింగ్ ఉండాలని, తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ కాకుండా స్నాచింగ్, రాబరీ, గంజాయి అక్రమ రవాణా, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించ వచ్చనిచెప్పారు. డ్యూటీ సమయంలో సిబ్బంది, అధికారులు స్వీయ రక్షణ పాటిస్తూ, జాగ్రత్తలు తీసుకోని విధులునిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ సి.రాజు(అడ్మిన్), స్పెషల్ బ్రాంచ్ ఏసీపీరాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, రామగుండం ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఐటీసీ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, సిసి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## జైనూర్ మండల కేంద్రంలో 50 సీసీ కెమెరాలు

### కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు కోసం టెండర్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు వెల్లడి



**జననినాదం,ఆసిఫాబాద్ ప్రతినిధి 21:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో దాదాపు 50 సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ డీవీ. శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయనున్నట్లు, దీనికోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కోటా కింద, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఎనిమిది లక్షల బడ్జెట్ తో సిసి కెమెరాలో ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ వివరించారు. దీనికోసం అర్హులైన కాంట్రాక్టర్స్ వారి దరఖాస్తులను ప్రకటన తేదీ నుండి మూడు రోజుల లోపు టెండర్ల దరఖాస్తులను జిల్లా పోలీస్ కార్యాలయం(డిపిఓ) ఆసిఫాబాద్ నందు ఇవ్వాలని కోరారు. పూర్తి వివరాలకు 87126 70523 నెంబర్ కి సంప్రదించాలని ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. కెమెరాల ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణం టెండర్ ప్రక్రియను అత్యంత పారదర్శకతతో కొనసాగించడం జరుగుతుందని ఆయన వివరించారు. మంజూరైన బడ్జెట్‌లో అత్యధిక నాణ్యతా ప్రమాణాలతో పని పూర్తయ్యేలా చూసుకోవడం చాలా కీలకమని ఆయన తెలిపారు.

## పలు గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు



**జననినాదం,లక్ష్మణ చందా21:** గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ రూరల్ మండలం రత్నాపూర్ కాండ్లి గ్రామంలో రూ. 20లక్షలు, లక్ష్మణచందా మండలం వడ్యాల్ గ్రామంలో రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అభివఅద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓడ్నాలా రాజేశ్వర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, రత్నాపూర్ కాండ్లి మాజీ సర్పంచ్ కొండ్రు రాంరెడ్డి, మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లు ఓసా రాజేశ్వర్, నారా గౌడ్, మాజీ సర్పంచులు ప్రతాప్ రెడ్డి, గంగాధర్ గౌడ్, భీమన్న, తునికి నారాయణ, మేకల రాజేందర్, కిరణ్ ఠాగూర్, మాజీ సింగల్ విండో చైర్మన్ పోతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ ఇల్లు త్వరగా పూర్తి చేయాలి

### అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి



**జైనూర్,మార్చి21(జన నినాదం):** మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా మార్లవాయి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆసిఫాబాద్ అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. ఆయన శుక్రవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు మండల కేంద్రంలోని ఇందిరమ్మ మోడల్ ఇల్లు తో పాటు ఉర్దూ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి మధ్యాహ్న భోజన పథకం పగడ్బందీగా అమలు చేయాలని కోరారు. మార్కెట్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. మార్లవాయి లో ఇల్లు మంజూరైన లబ్ధిదారులు బేస్మెంట్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావు, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీ ఓ మోహన్, తాసిల్దార్ ఆడబిర్షవ్, ఈజీఎస్ ఏపిఓ నగేష్, మార్లవాయి తాజా మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వరరావు, మార్లవాయి పంచాయతీ కార్యదర్శి మనోజ్ కుమార్, మార్లవాయి సర్ మేడి జుగునక దేవురావు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పెందూర్ ప్రకాష్, అధికారులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

## మండలాల్లో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు.

### తనిఖీచేసిన తాసిల్దార్, స్క్వాడ్



**జైనూర్,సిర్పూర్ (యు) మార్చ్ 21(జననినాదం):** జైనూర్, సిర్పూర్ (యు) మండలాల్లో శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జైనూర్ లో రెండు పరీక్ష కేంద్రాలను సిర్పూర్ (యు) మండలంలోరెండు పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీ చేశారు. అదేవిధంగా ఆయా మండలాల తాసిల్దారులు ఆడబిర్షవ్ ,ఉదయ్ కుమార్ లు మండల విద్యాశాఖ అధికారులు మధుకర్ , కుడ్మేత సుధాకర్ సందర్శించి పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనుమతి లేకుండా ఎవ్వరికి పరీక్ష కేంద్రాల్లో వెళ్లడానికి అనుమతించలేదు. విద్యార్థులు మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా ఎంతో ఉత్సహంతో రాశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎవరు కాకుండా ఎస్సైలు సాగర్, రామకృష్ణా లు పోలీసులచే పర్యవేక్షణ చేయించారు. కేంద్రాలు సమీపంలో ఎవరు కూడా ఉండకూడదని పోలీసులకు ఆదేశించారు. పగడ్బందీగా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

## వీడని కుల బహిష్కరణ పంచాయితీ




**జననినాదం,లక్ష్మణ చందామార్చి21:** మండల కేంద్రంలో కుల బహిష్కరణ నేటికీ కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వాలు మారిన దళిత బంధు చిచ్చు సామాజిక వర్గంలో కొనసాగుతూనే ఉంది. గురువారం గ్రామంలో ఆ బహిష్కరించిన కుటుంబ సభ్యులలో ఒక వఅద్ధురాలు చనిపోతే మిగతా సామాజిక వర్గం వ్యక్తులు దూరంగా ఉండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వివరాలను పరిశీలిస్తే లక్ష్మణ చందా లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో 15 మందికి దళిత బంధు మంజూరై ఈ విషయం కులస్తులకు, లబ్ధిదారులకు మధ్య చిచ్చు నెలకొంది. సామాజిక వర్గం పెద్దలు సదరు ఎంపికైన లబ్ధిదారులను కుల సంఘం నుంచి సామాజిక బహిష్కరణ చేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, కలెక్టర్, ఎస్పీ, పోలీసులు ఇతర అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది. ఈ మధ్యన లక్ష్మణ్ చందాలో డిపిఓ ఆ కులస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అందరూ కలిసి ఉండాలని సూచించి అందరితో చేయి చేయి కలిపి ఒక్కటి చేశారు. ఈ సమావేశం ముగిసి 15 రోజులు గడవకముందే మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చింది అని లబ్ధిదారుల్లోని కుటుంబంలో వఅద్ధురాలు చనిపోవడంతో కులస్తులు దూరంగా ఉన్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఇకనైనా వారి సమస్యలకు పూర్తి న్యాయం పరిష్కారం చూపించాలని వారు కోరుతున్నారు.

## మొదటి రోజే గందరగోళం

### తెలుగు ప్రశ్న పత్రం కు బదులు హిందీ సెట్



**జననినాదం,మంచిర్యాల 21:** పదవ తరగతి పరీక్షల్లో మొదటి రోజే గందరగోళం నెలకొంది. శుక్రవారం నిర్వహించాల్సిన తెలుగు ప్రశ్నపత్రంకు బదులు హిందీ సెట్ ను తీసుకువచ్చారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో తెలుగు పేపర్ కు బదులుగా హిందీ పేపర్ను అందించారు. తెలుగు పేపర్ కు బదులు హిందీ ప్రశ్నపత్రాన్ని చూసి ఒక్కసారిగా అధికారులు అవాక్కయ్యారు. వెంటనే విద్యాశాఖ అధికారి యాదయ్యకు సమాచారం అందించారు. పాఠశాలకు చేరుకున్న డీఈఓ యాదయ్య కలెక్టర్ దఅష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఉదయం తొమ్మిదిన్నర గంటలకు జరగాల్సిన తెలుగు పరీక్ష రెండు గంటలు ఆలస్యంగా నిర్వహించారు. అప్పటికే పలు రూముల్లో విద్యార్థులకు హిందీ ప్రశ్నపత్రం ఇచ్చిన సిబ్బంది తిరిగి వాటిని కలెక్ట్ చేసుకోవడంతో ప్రశ్నపత్రం లీక్ అయింది. దీనిపై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తొలి రోజు తెలుగు పరీక్ష సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలపై పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ఆలీతో పాటు కస్టోడియన్ అధికారి పద్మజను విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఒక ప్రశ్నా పత్రానికి బదులు..మరో పశ్నా పత్రం

### పదో తరగతి విద్యార్థులు షాక్.. రెండుగంటల సమయం వృథా విచారణకు ఆదేశించిన కలెక్టర్

హైదరాబాద్,మార్చి21 : అధికారుల నిర్లక్ష్యంతో మెయిన్ పరీక్షల్లో కొన్నిసార్లు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈక్రమంలో పదోతరగతి పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఎగ్జామ్‌సెంటర్ పరీక్ష రాయటానికి కూర్చున్న విద్యార్థులకు ఒక ప్రశ్నా పత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రాన్ని ఇవ్వడంతో విద్యార్థులు షాక్‌కు గురయ్యారు.మంచిర్యాల జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి. ఉదయం విద్యార్థులంతా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష హాల్లో తమకు కేటాయించిన సీట్లలో కూర్చుకున్నారు. పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యాయి. అక్కడి ఇన్విజిలేటర్లు ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు ఇచ్చారు. అయితే ఆ ప్రశ్నాపత్రాన్ని చూసి విద్యార్థులంతా అవాక్కయ్యారు. ఏంటిది అంటూ ఒకింత భయాందోళనకు గురయ్యారు. ఒక ప్రశ్నాపత్రానికి బదులుగా మరో పేపర్‌ను అధికారులు పంపిణీ చేశారు. విద్యార్థులు దాన్ని గుర్తించి చెప్పడంతో అధికారులు హైరానా పడ్డారు. హడావుడిగా మరో పేపర్ తెప్పించడంతో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా విద్యార్థులు పరీక్ష రాశారు. అయితే ప్రశ్నాపత్రం తారుమారైన విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లింది. దీంతో ప్రశ్నాపత్రాల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం, పరీక్ష ఆలస్యంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఒక ప్రశ్నాపత్రం బదులు మరో పేపర్ రావడంతో వెంటనే విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా డీఈవోకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల విషయంలో అధికారుల నిర్లక్ష్యం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## పురుగుల మందులపై మోతే రైతులకు అవగాహన కల్పించిన బీసీఐ ప్రాజెక్టు సిబ్బంది




కరీంనగర్, మార్చి 21: డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ సహకారంతో శుక్రవారం నవక్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రామడుగు మండలం మోతే గ్రామంలో రైతులకు పురుగుమందుల వాడకంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీఐ ప్రాజెక్టు సిబ్బంది కర్కాల వనిత మాట్లాడుతూ మానవ ఆరోగ్యం పర్యావరణం పై అత్యంత విషపూరిత పురుగుమందును హెచ్ హెచ్ పి ఎస్ గ్రూప్ 3 యొక్క హానికరమైన ప్రభావాలను కలిగి ఉంటుందని అన్నారు. ఈ పురుగు మందులు దీర్ఘ కాలంలో క్యాన్సర్ జన్య సమస్యలు హార్మోన్స్ సమస్యలకు కారణమవుతాయని వివరించారు. పర్యావ రణం పై తీవ్రమైన ప్రతికూల ప్రవాన్ని చూపి పక్షులు జలచరాలు జంతువులకు ముప్పు వాటిల్లుతుందని రైతులకు తెలిపారు. ఈ పురుగుల మందుల వాడకాన్ని పూర్తిగా ఆపివేయాలని పేర్కొన్నారు. కాక్ టైల్ మందులు వాడొద్దని కాంబినేషన్ మందులు వాడాలని గ్రామ రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించి రైతన్న మేలుకో ఆరోగ్యాన్ని కాపాడుకో... సేంద్రియ ఎరువులను వాడుదాం కాపిటల్ వద్దన్నా కాంబినేషన్ ముద్దని

జననినాదం

# ప్రశాంతంగా ముగిసిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక

**జాతీయ ఉపాధి హామీ పథకంలో కథానాయిక, కథానాయకులు**

**పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు**

**డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి**



**జననినాదం,లక్ష్మణ చందా 21:** జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక స్థానిక మండల కేంద్రంలో డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పది రోజుల నుండి సోషల్ ఆడిట్ టీం వచ్చి మనకు అనేక రకాల సలహాలు సూచనలు ఇస్తూ మనకు తెలిపినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఉపాధి హామీ పథకం మన అందరిదీ, ఈ ఉపాధి హామీ పథకం లేకపోతే మీరు నడిచే రోడ్లు ఉన్నాయా? పెంచే చెట్లు ఉన్నాయా? పారే డ్రైనేజీలు ఉన్నాయా? ఇవన్నీ ఉపాధి హామీ పథకం పనిలో భాగమేనని, ఈ ఆర్థిక సంవత్సరం 2023-24 లో మొత్తం కూలీ ఖర్చు రూ.60100836 కోట్లు, మెటీరియల్ ఖర్చు రూ.1580881 లక్షలు, మొత్తం కలిపి రూ.61681717కోట్ల ను 385 రోజుల్లో ఖర్చు చేయడం జరిగిందన్నారు. రూ. 10609 రికవరీ వచ్చినట్లు ఆమె తెలిపారు. రూ.5609 రికవరీ, రూ.5 వేలు పెనాల్టీ వచ్చినట్టు తెలిపారు. ధన దుర్వినియోగం ఒక రూపాయి కూడా జరగలేదని, మెటీరియల్ పనులు చాలా తక్కువగా జరిగాయని, అది పరిణామం కాదని ఎంసిసి పనిలో మనం ఎక్కువగా పనిచేయాలని, అది ఉంటేనే ప్రొవైడ్ చేసినట్లు ఉంటుందని తెలిపారు. సిసి రోడ్లు, డ్రైనేజీలు వేస్తున్నామంటే గ్రామాలకు ఉపయోగకరమేనని, రూ.116 కోట్లు జనరేట్ చేయడం జరిగిందని, దానిలో రూ.86 కోట్లు మనం మెటీరియల్స్ జనరేట్ చేయడం జరిగిందన్నారు. తెలంగాణలో ఎక్కడ లేనంత లేబరైజేషన్ బాగా చేస్తున్నామని ఇది సాధ్యమైందని తెలిపారు. ఆడిట్ ప్రాసెస్లైజేషన్ చాలా ఎక్కువగా జరుగుతుందని, రికార్డు మెయింటెనెన్స్ చేయకపోవడం, ఏడు రిజిస్టర్లు మెయింటెనెన్స్ చేయకపోవడం, సిటిజన్ చాట్ అతికించకపోవడం, రోజుగార్ దివాస్ నిర్వహించకపోవడం, నర్సరీ రిజిస్టర్లు సరిగా నిర్వహించకపోవడం ఇలాంటి ఎక్కువగా వచ్చయని పేర్కొన్నారు.



మిగతా ఎన్ఎంఎంఎస్ ఎక్కడ సమస్య వచ్చినాయి అంటే లక్ష్మణ్ చందాలో సగం వరకు ఫీల్డ్ అసిస్టెంట్లు లేరని, దానివల్ల ఎన్ఎంఎంఎస్ ఆక్టివ్ వేజ్ సీకర్ ఇవ్వడం వల్ల ఒక్కో రోజు ఎన్ఎంఎస్ నుండి టెక్నికల్ సమస్య వచ్చి ఫోటో క్యాప్చర్ కాదని, ఒకవేళ క్యాప్చర్ అయిన వారికి తెలువక మళ్ళీ కొట్టడం జరుగుతుందన్నారు. పేమెంటు చేసేటప్పుడు డిటెక్ట్ చేయడానికి రాదని, ఈసారి మళ్ళీ అలా జరగకుండా చూసుకోవాలని, పంచాయతీ సెక్రెటరీలకు పని భాగం ఎక్కువగా ఉంటుందని, ఉపాధి హామీ పథకంలో కూడా మీరు భాగమేనని, ఫీల్డ్ అసిస్టెంట్ మీద మొత్తం వదిలేసిన రేపటి రోజు ప్రభుత్వం నుండి ఎవరైనా టీమ్స్ వస్తే ఎవరిని మాట్లాడనివ్వరన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు పూర్తి బాధ్యత అని ఆమె తెలిపారు. పంచాయతీ సెక్రటరీలు అన్ని రిజిస్టర్లు మెయింటెనెన్స్ చేయాలని పేర్కొన్నారు. ధన దుర్వినియోగం జీరో ఉందని, సోషల్ ఆడిట్ అయిపోగానే అయిపోయిందని కాదని, అది ఎప్పుడు మనల్ని వెన్నంటే ఉంటుందని, ఇది మూడంచెల విధానమని తెలిపారు. నర్సరీలలో ఇష్టం వచ్చిన మొక్కలు పెట్టకుండా ప్రజలకు ఉపయోగకరమైన మొక్కలు పెట్టాలని, వాటికి సరైన పద్ధతిలో నీరు అందించాలని సూచించారు. ముఖ్యంగా హెర్బల్ మొక్కలు పెట్టాలని తెలిపారు. నిమ్మ, దానిమ్మ, కరివేపాకు, రణపాల, నల్లేరు, అలవేరా వాటి మొక్కల మీద దఅష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా నర్సరీలో షేర్ నెట్ ఉండాలని తెలిపారు. మాస్టర్ అనేది మన చెక్ బుక్ తో సమానమని వాటి మీద దిద్దితే చెల్లదని గమనించి అటువంటి తప్పులు చేయడం జరగవద్దని సూచించారు. ఒకవేళ దిద్దితే మాస్టర్ పైన నోట్ అని వివరణ రాసి సంతకాలు తీసుకొని ఎర్రర్ రిజిస్టర్ లో మెయింటెనెన్స్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ మేనేజర్ సుధాకర్, ఎంపీడీవో లు రాధా రాథోడ్, మోహన్, శేఖర్, ఎమ్మార్వో జానకి, అంబుడ్స్ మెన్ సురేష్, ఎంపీ ఓ అమీర్ ఖాన్, ఏపీవో ప్రమీల, ఎస్ఆర్పి రాజశేఖర్, మరియు డిఆర్పిలు, సోషల్ ఆడిట్ సిబ్బంది ,ఆయా టి ఏ లు, ఆయా పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగాది నుంచి తెల్లరేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం



హైదరాబాద్,మార్చి21 : రాష్ట్రంలోని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భా విస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# విద్యార్థులను మంచి పౌరులుగా దేశానికి అందిద్దాం

## జమ్మికుంట వాసవి క్లబ్



జమ్మికుంట మార్చి 21 : విద్యార్థుల్లో విద్యావిలువలు పెంపొందించి, మంచి పౌరులుగా దేశానికి అందించడానికి వాసవి క్లబ్ కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, స్టడీ మెటీరియల్స్ అందించడం మొదలగు కార్యక్రమాలు చేపట్టడంలో వాసవి క్లబ్ ముందుంటుందని వాసవి క్లబ్ జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ, అన్నారు. వాసవి క్లబ్ జాతీయ స్థాయిలో పలు కార్యక్రమాలు చేపడుతుందని వాసవి క్లబ్ గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్ తెలిపారు .జమ్మికుంట లోని కొత్తపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం స్వర్గీయ మద్ది రాజశేఖరం జ్ఞాపకార్థం వారి కుమారులు మద్ది రవికుమార్ మరియు మద్ది శివప్రసాద్, లు అందించిన మంచినీటి ట్యాంక్ ను పాఠశాలకు అందించారు. జై హనుమాన్ బ్రిక్స్ అధిపతి పొనగంటి మధు, నీటి టాంక్ కొరకు సిమెంట్ గద్దె నిర్మాణానికి సహకరించారు . పాఠశాల ఉపాధ్యాయులు వాసవిక్లబ్ నిర్వాహకులకు, జై హనుమాన్ బ్రిక్స్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమములో వారు పాల్గొని మాట్లాడారు .ఈ కార్యక్రమములో జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్ , ప్రధాన కార్యదర్శి జి. వి సతీష్, కోశాధికారి రేణుకుంట రాజు, ఉపాధ్యాయులు వి.రాజేందర్, బి.ఐలయ్య, ఆర్.స్వామి, మర్రి అవినాష్, మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## లైసెన్సు లేని పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దు : సిర్పూర్ టి పోలీసులు

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: సిర్పూర్ టి మండలంలో పదవ తరగతి పరీక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో, లైసెన్స్ లేని మైనర్ విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారని సిర్పూర్ టి పోలీసులు హెచ్చరించారు. పరీక్షలకు హాజరైన కొంతమంది విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. దీంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చలానాలు విధించారు. పోలీసుల హెచ్చరిక మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దు. లైసెన్స్ లేని వ్యక్తులు వాహనాలు నడిపితే బండీ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. పిల్లలు ప్రమాదాలకు కారణమైతే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయబడతాయి. కావున, తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండి, తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా ప్రమాదాలను నివారించాలి అని పోలీసులు సూచించారు.

# అక్రమ వ్యాపారాలపై రౌండ్ టేబుల్ సమావేశం



పెద్దపల్లి ప్రతినిధి:ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పెద్దపల్లిలో అక్రమంగా వ్యాపారాలు చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకునేలా కార్యాచరణ కోసం పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మండపంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బొంకూరి సురేందర్ సన్ని అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రంగాల కార్మికులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని పలు తీర్మానాలు చేశారు. పెద్దపల్లిలో వ్యాపారాలు నిర్వహించే ఇతర రాష్ట్రాల వారు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రతి వస్తువు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మకం చేయాలని తీర్మానించారు. ప్రతి కొనుగోలుపై తప్పకుండా జీఎస్టీ బిల్లును ఇవ్వాలన్నారు. ఏప్రిల్ 13న మరోసారి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు, కావేటి రాజ గోపాల్, మంద భాస్కర్ యాదవ్, గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రామ్మూర్తి, కల్లెపల్లి రవి, కొండ సుధాకర్, సయ్యద్, జమీల్, నరసింహ, బొడ్డుపల్లి రమేష్, సందీపం సుదర్శన్, తబ్రెజ్, తాళ్ళపెల్లి అంజయ్య, అరేపల్లి మానస్ కుమార్, చంద్రగిరి ఉదయ్, మాచర్ల రమేష్ , బొంకూరి హెవన్ కుమార్, కళ్ళేపల్లి విజయ్, కల్లెపల్లి సతీశ్, అలువాల రాజేందర్, వడ్లూరి నాగరాజు, పెండ్యాల సురేందర్, తూముల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి


**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



రాజన్న సిరిసిల్ల, మార్చి 21: జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికల నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థకు కీలకమని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ నాయకుల ప్రతినిధులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. ఓటరు జాబితాలో డబల్ ఎంట్రీ ల తొలగింపుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా కొంతమందికి ఓట్లు ఉన్నట్లు వస్తున్న ఫిర్యాదులను జాతీయ ఓటర్ సర్వీస్ పోర్టల్ వివరాలు పరిశీలిస్తూ పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం 4 సార్లు ఓటర్ జాబితా సవరణ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజాప్రతినిధుల చట్టం 1950 సెక్షన్ 31 ప్రకారం ఓటర్ నమోదు సమయంలో తప్పుడు సమాచారం అందిస్తే నేరమని, మోసపూరిత ఉద్దేశాలతో రెండు చోట్ల ఓటు హక్కు కల్గి ఉండే ఓటర్ల వివరాలు ఆదారాలతో అందిస్తే తప్పనిసరిగా విచారించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. మన రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటి పరిధిలో ఇప్పటివరకు 2 లక్షల 30 వేల 157 మంది పురుష ఓటర్లు, 2 లక్షల 47 వేల 977 మంది మహిళా ఓటర్లు, 38 మంది ఇతరులు మొత్తం 4 లక్షల 77 వేల 182 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ , ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వ్యయ వివరాలు నిర్దిష్ట సమయంలో నమోదు చేయాలని , లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతారని కలెక్టర్ తెలి పారు.రాజకీయ పార్టీలప్రతినిధులు బూత్‌స్థాయిఏజెంట్లను నియమిం చాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు ఫిర్యాదులు సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు రాధాబాయి రాజేశ్వర్ భాజాపా పార్టి ప్రతినిధి నాగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సంపత్, భారస పార్టీ ప్రతినిధి రాజన్న, బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి రమేష్, సి.పి.ఐ(ఎం) పార్టీ ప్రతినిధి రమణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ సిబ్బంది రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయానికి మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు

ములుగు : ఆలయంలో మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేపట్టిన ఎస్సై మరియు సిఐ కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపిన ఆలయ కమిటీ... ఏటూరునాగారం మండల కేంద్రంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మూడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన ఎస్సై తాజుద్దీన్ సార్ మరియు సిఐ శ్రీనివాస్ సార్ కి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మన్ మడుగురి ప్రసాద్ మరియు ఆలయ కమిటీ సభ్యులు...ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మడూగురి ప్రసాద్ మాట్లాడుతూ ఆలయ మరియు భక్తుల భద్రతను నిర్ధారించేందుకు ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయబడ్డాయని, కెమెరాలు ఆలయంలోని అన్ని ప్రాంతాలను పర్యవేక్షిస్తాయి. అక్రమ కార్యక్రమాలు జరగకుండా సీసీ కెమెరాలు సహాయ పడతాయని అన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన ఎస్సై తాజుద్దీన్ మరియు సిఐ శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు ఆలయ కమిటీ తరఫున తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివాలయం



డైరెక్టర్లు ఇరవేణి రాంలాల్,ఇర్సవడ్ల కిరణ్,వలస తిరుపతి, కట్కూరి రాధికా, కర్ల అరుణ, దుర్గం కొమరయ్య, సోమంధపు నర్సింహులు, పెద్దబోయిన అర్జున్ ,గార పోషలు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,తాండ్ర శ్రీను,కంపెల్లి భాగ్య, బట్టు ప్రవీణ్, పెద్దబోయిన యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

కమాన్ పూర్ ప్రజా క్రాంతి మార్చి 21. కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఇది ఇలా పరిషత్ పాఠశాలలో 147 మంది విద్యార్థులకు గాను 147 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇక్కడ రంగాపూర్, జూలపల్లి , రొంపి కుంట, కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగింది. ఈ పరీక్షా కేంద్రాలకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్గా జక్కం శ్రీనివాస్, చీఫ్ సూపర్డెంట్ గా ఇరువురాళ్ల ఓదెలు వ్యవహరించారు . పరీక్ష కేంద్రాల వద్ద ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## కాంగ్రెస్ పాలన ప్రజా పాలనా.. రాక్షస పాలనా

**అభివృద్ధి బిల్లుల కోసం మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు**
**-మాజీ సర్పంచుల ఐక్యవేదిక అధ్యక్షుడు లక్ష్మీరాజం**

కరీంనగర్ మార్చ్ 21(ప్రజా క్రాంతి)రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన నిర్వహిస్తున్నదా లేక రాక్షస పాలన సాగిస్తున్నదా అనే ప్రశ్నను మాజీ సర్పంచుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు లక్ష్మీరాజం అలియాస్ సాగర్ లేవనెత్తారు. అభివృద్ధి బిల్లుల విడుదలకు మోకాలడ్డుతున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా తప్పుబడుతూ, జిల్లా వ్యాప్తంగా వరుస ఆందోళనలకు సిద్ధమవుతున్నట్లు ఆయన ప్రకటించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడిన లక్ష్మీరాజం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వదిలేసి, ఇప్పుడు కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన చర్య కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లుల కోసం మంత్రుల చుట్టూ తిరిగినా, నిరాశే మిగిలిందని విమర్శించారు. నాయకుల ఎదుట మా సమస్యలు చెప్పుకోవడం తప్పేనా అన్నారు .అభివృద్ధి

## యువ వికాసం పథకం యువత సద్వినియోగం చేసుకోవాలి



పెద్దపల్లి ప్రతినిధి: యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షు లు బొంకూరి అవినాష్ పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశా లు కల్పించేందుకు సబ్సిడీపై రుణాలు అందించేందుకు యువ వికాసం పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. పథకం అమలు పట్ల పెద్దపల్లి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సంబరాలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రావణ్, మండల అధ్యక్షులు జడల రాజు, మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి రాజు, ఎన్ఎస్ యుఐ జిల్లా ఉపాధ్యక్షులు పెనుగొండ ప్రణయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు రాకేష్, మహేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# బాలీవుడ్‌కు ఫిక్స్ అయిన తాప్సీ



సొట్ట బుగ్గల సుందరి తాప్సీ పన్నుకు యాక్టింగ్ లైఫ్, కెరీర్ ఇచ్చిందే సౌత్ ఇండస్ట్రీ. ముఖ్యంగా టాలీవుడ్ ఆమెకు స్టార్డ్ డమ్ ఇచ్చింది. ఝుమ్మందినాదంతో ఎంట్రీ ఇచ్చిన ఈ ఢిల్లీ డాల్ ప్రభాస్, ధనుష్, వెంకటేశ్, గోపీచంద్, రవితేజ, మోహన్ లాల్, అజిత్ లాంటి సౌత్ స్టార్లతో జోడీ కట్టింది. అంతలో బాలీవుడ్ రమ్మంటే అక్కడకు వెళ్లిపోయింది. ఇక అప్పటి నుండి మేడమ్‌లో ఒరిజినాలిటీ- బయటకు వచ్చింది. నార్త్ బెల్ట్‌కు వెళ్లి టాలీవుడ్‌పై నోరు పారేసుకోవడంతో స్టార్స్‌తో నటించే ఛాన్స్ పోగొట్టు-కున్నట్లయ్యింది. బాలీవుడ్ వెళ్లాక లేడీ ఓరియెంట్ చిత్రాలతో పాపులర్ అయ్యింది తాప్సీ. పింక్, నామ్ షబానా, తప్పడ్, హసీనా దిల్ రుబా, బద్లా లాంటి సినిమాలో ఆమె ఇమేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ మధ్యలో తెలుగులో సినిమాలు చేసింది కానీ అవి పెద్దగా ఆడలేదు. ఆనందో బ్రహ్మ తర్వాత చేసిన ఏ తెలుగు సినిమా హిట్ కాలేదు. 2022 తర్వాత మిషన్ ఇంపాజిబుల్ చేశాక టాలీవుడ్ వైపు తొంగి చూడలేదు సొట్టబుగ్గలసుందరి. పూర్తి సేవలు బీటౌన్‌కే అందిస్తోంది. కెరీర్ స్టార్ట్ చేసిన దశాబ్దం దాటిన నార్త్ బెల్ట్‌లో త్రీ ఖాన్స్‌లో కేవలం షారూఖ్‌తో జోడీ కట్టింది తాప్సీ. సీనియర్ల కంటే జూనియర్లే బెటర్ అనుకుందేమో ఎక్కువగా యంగ్ హీరోలతో యాక్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు ప్రాజెక్టులున్నాయి.

ప్రతీక్ గాంధీ సరసన హో లడకీ హై కహాన్. ఇస్వాక్ సింగ్‌తో గాంధారీ చేస్తోంది బ్యూటీ. రీసెంట్లీ- గాంధారీ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. త్వరలో నెట్ ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. మరీ బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న తాప్సీ.. ఇక టాలీవుడ్ కు టాటా చెప్పేసినట్లేనా..అన్న ప్రచారం సాగుతోంది.


# నిమిషానికి 90వేలు..!





ఒక నిమిషం వీడియోకు రూ.90వేలు చార్జ్ చేశామని, ఇలా సుమారు 15 వీడియోలు ప్రమోట్ చేసినట్లు పంజాగుట్ట పోలీసుల విచారణలో సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, యూట్యూబర్లు చెప్పినట్లు తెలిసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన విష్ణుప్రియ, రీతూచౌదరిలు గురువారం పంజాగుట్ట పీఎస్‌లో విచారణకు హాజరయ్యారు. ఈ ఇద్దరిని రాత్రి తొమ్మిదిగంటల వరకు పోలీసులు విచారించారు. విష్ణుప్రియను సుమారు పదిగంటలపాటు, రీతూ చౌదరిని ఆరుగం టలపాటు పంజాగుట్ట డిఐ శ్రవణ్ ఆధ్వర్యంలో విచారించారు. ఇద్దరి బ్యాంకు లావాదేవీలను పరిశీలించిన పోలీసులు బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ ద్వారా వచ్చిన నిధులపై ఆరా తీశారు. ఈ క్రమంలో వారెన్నెన్ని వీడియోలు చేశారు, ఒక్కో వీడియోకు ఎన్ని డబ్బులు తీసుకున్నారు.. అని అడిగారు. ప్రమోషన్ చేయడానికి వారిని ప్రోత్సహించిందెవరంటూ పోలీసులు ప్రశ్నించారు. గురువారం విచారణ పూర్తి అయిన తర్వాత ఈ ఇద్దరిని ఈనెల 25న మళ్లీ విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు చెప్పారు. ఇప్పటివరకు టేస్టీతేజా, కానిస్టేబుల్ కిరణ్‌లను పోలీసులు విచారించారు.

# రికార్డులు క్రియేట్ చేసిన ఛావా..




ఛావా.. ఛావా.. ఛావా.. నెల రోజుల నుంచి ఇండియా మొత్తం ఈ సినిమా పేరే జపిస్తుంది. ఈ సినిమాకి వచ్చిన పాజిటివ్ టాక్ ఇటీవలి కాలంలో ఏ సినిమాకి రాలేదంటే అతశియోక్తి కాదు. ఈ సినిమా కోసం నార్త్‌లో జనాలు కొట్టుకుంటున్నారట. సినిమా చూసిన వాళ్లు కూడా మళ్లీ మళ్లీ రిపీటెడ్ షోలు చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఇంత గొప్ప సినిమా మరొకటి రాలేదని సినీ వర్గాలు గట్టిగా చెబుతున్నాయి. అసలు.. సినిమా చూసి, కన్నీరు పెట్టుకోకుండా బయటకొచ్చిన ఆడియెన్స్ మరొకరు లేరంటే అతిశయోక్తి కాదేమో. శంభాజ్ మహారాజుగా విక్కీ కౌశల్ నటన నభూతో నభవిష్యత్.అసలు ఆయన నటనకిసినిమా రంగంలో ఎన్ని అవార్డులుంటే అన్నీ ఇవ్వాల్సిందే. అంత గొప్పగా ఉంది విక్కీ కౌశల్ నటన. అయితే ఈ సినిమా పలు రికార్డులు క్రియేట్ చేయగా, వాటిని ఇతర సినిమాలు బ్రేక్ చేస్తాయా అనేది చెప్పడం కష్టమే. ఫిబ్రవరి నెల 14వ తేదీన థియేటర్లలో విడుదలైన ఛావా ఇప్పటివరకు 562 కోట్ల రూపాయల కలెక్షన్లను సాధించింది. తెలుగు విషయానికి వస్తే ఈ సినిమా ఏకంగా 13 కోట్ల రూపాయల నెట్ కలెక్షన్స్ సొంతం చేసుకుంది.బుక్ మై షోలో 12 మిలియన్ టికెట్లు విక్రయమైన తొలి హిందీ మూవీగా ఛావా సరికొత్త రికార్డ్ సృష్టించింది. స్త్రీ2 రికార్డును సైతం ఛావా మూవీ బ్రేక్ చేసింది .ఈ ఏడాది గ్రాస్ కలెక్షన్ల విషయంలో సైతం ఈ సినిమా హిట్ కావడం జరిగింది. విక్కీ కౌశల్ గత సినిమాల కలెక్షన్ల రికార్డులను కూడా ఈ సినిమా బ్రేక్ చేసింది.ఐదో వీకెండ్ లో సైతం 22 కోట్ల రూపాయల కలెక్షన్లను సాధించి స్త్రీ2, పుష్ప2 రికార్డులను ఛావా బ్రేక్ చేసి సరికొత్త రికార్డ్‌ని ముందు ఉంచింది. 22 రోజుల్లో 500 కోట్ల రూపాయల కలెక్షన్లు సాధించిన హిందీ సినిమాగా ఈ మూవీ ఓ రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక .హిందీ సినిమాల్లో సెకండ్ వీక్ లో 100 కోట్ల రూపాయలకు పైగా కలెక్షన్లను సాధించిన సినిమాగా కూడా ఛావా ఖాతాలో సరికొత్త రికార్డ్ నమోదైంది. ఈ సినిమాను నెట్‌ఫ్లిక్స్ సంస్థ భారీ రేటుకు దక్కించుకుంది. ఇప్పుడున్న ఈ సినిమా డిమాండ్ బట్టి.. కనీసం 8 వారాల తర్వాతే ఓటీటీలో రిలీజయ్యే ఛాన్స్ ఉంది.

# సినిమా

# మాతృత్వపు మాధుర్యం ఆస్వాదిస్తున్నా.. దీపిక






బాలీవుడ్ నటి దీపికా పదుకొణె గతేడాది ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తన బిడ్డతో కొంతకాలంగా సరదాగా గడిపిన దీపికా తిరిగి షూటింగ్‌లలో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిగా తన కుమార్తెతో సమయం గడపడం, చిత్రీకరణలో పాల్గొనడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొనడం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యతలను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి. ఈ విషయంలో సలహాలు ఇచ్చేందుకు ఎంతోమంది మహిళలు ఉన్నారని నాకు తెలుసు. కానీ, ఇది నాకు అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తున్నాను. కచ్చితంగా దీన్ని ఎదుర్కొంటాననే నమ్మకం నాకు ఉంది. మాతృత్వం అనేది గొప్ప అనుభూతి. ఇది నేను ఎంచుకొనే సినిమాలపై ప్రభావం చూపుతుందని నాకు తెలుసు. నేను తల్లి కాకముందు కూడా సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకున్నాను. ఇకపై కూడా అలానే తీసుకుంటాను‘ అని దీపికా చెప్పారు. దీపికా చివరిసారిగా 'సింగం అగైన్' లో శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శక త్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గణ్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు-గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.

# సమంతకు ఉత్తమ నటి అవార్డు



సమంత... తెలుగులోనే కాదు, హిందీ, తమిళం వంటి ఇతర భాషల్లోనూ ప్రతిభావంతమైన నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల కాలంలో ఆమె తెలుగులో నటించిన సినిమాలు ఏవీలేవు. అయినప్పటికీ వెబ్ సిరీస్ ల ద్వారా అభిమానులను అలరిస్తూనే ఉంది. అమ్మడి క్రేజ్ ఇప్పటికీ తగ్గలేదంటే అతిశయోక్తి కాదు. తాజాగా సమంతకు ఓటీటీలో ఉత్తమ నటి అవార్డు లభించింది. 'హనీ-బన్నీ' సిరీస్‌లో అద్భుతమైన నటన కనబరిచినందుకు ఒక ప్రముఖ మీడియా సంస్థ ఆమెను ఈ పురస్కారంతో సత్కరించింది. ఈ అవార్డును అందుకోవడం పట్ల సమంత తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రతికూల పరిస్థితుల నడుమ 'హనీ-బన్నీ' సిరీస్‌ను పూర్తి చేయడమే తనకు ఒక అవార్డు అని సమంత పేర్కొంది. తనను నమ్మిన వారందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ఆమె తెలిపింది. రాజ్ అండ్ డీకే, వరుణ్ ధావన్‌ల వల్లే తాను 'సిటాడెల్ హనీ-బన్నీ'ని పూర్తి చేయగలిగానని సమంత చెప్పింది. సిరీస్‌ను పూర్తి చేయడానికి వారు ఎంతో ఓపికతో వ్యవహరించారని, తనను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారని ఆమె కృతజ్ఞతలు తెలిపింది. సిటాడెల్ హనీ బన్నీ షూట్ సమయంలో సమంత మయోసైటిస్ వ్యాధితో బాధపడిన సంగతి తెలిసిందే. సుదీర్ఘకాలంపాటు చికిత్స పొందిన సమంత ప్రస్తుతం కోలుకుని ఫిట్ గా తయారైంది.

# తెలంగాణ హైకోర్టుకు యాంకర్ శ్యామల



యాంకర్ శ్యామల తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బెట్టింగ్ యాప్ కేసులో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని ఆమె న్యాయస్థానంలో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈరోజు విచారణ జరగనుంది. కాగా, బెట్టింగ్ యాప్‌లకు ప్రచారకర్తగా వ్యవహరించినందుకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో శ్యామలపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఇక సామాజిక మాధ్యమాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన కేసులో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ రీతూచౌదరి, టీవీ యాంకర్ విష్ణుప్రియలను గురువారం పంజాగుట్ట పీఎస్‌లో సుదీర్ఘంగా విచారించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురు ప్రముఖ యూట్యూబర్లపై కేసులు నమోదయ్యాయి. తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై తీవ్ర పోరాటం చేస్తున్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.